తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
16 మార్చి 2025
సంపుటి : 260
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00


Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## రెండో సారి మళ్లీ
# నేనే సీఎం
### చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

- జర్నలిజం ముసుగులో విషసంస్కృతి
- సమాజానికి చీడపురుగుల తయారయ్యారు
- ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా?
- వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుంది
- ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకుంటున్నాం
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, తరంగాలు:** రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. -మిగతా 2 లో



## తరచూ రాహుల్ వియత్నాం పర్యటన


- ఆ దేశంపై ఎందుకంత ప్రేమో
- విమర్శలు గుప్పించిన బీజేపీ

**న్యూఢిల్లీ,తరంగాలు:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను లక్ష్యంగా చేసుకుని భాజపా మరోసారి విమర్శలు గుప్పించింది. కొంతకాలంగా ఆయన తరచూ వియత్నాం వెళ్తున్నారని.. ఒక్కసారిగా ఆ దేశం పట్ల అంత అనురాగం ఎందుకు కలిగిందని ప్రశ్నించింది. సొంత నియోజకవర్గంలో కన్నా వియత్నాంలోనే ఆయన -మిగతా 2 లో

## 214 మంది పాక్ సైనికులు హతం
### 48 గంటల గడువు ముగిసిన స్పందించలే..

- పాక్ జైల్లో నుంచి తమ వారిని విడుదల చేయాలని హెచ్చరించాం..
- బలూచ్ ఆర్మీ కీలక ప్రకటన..

**హైదరాబాద్,తరంగాలు:** పాకిస్థాన్ జైళ్లలోని తమ నాయకులను విడిపించుకోవడానికి బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) జాఫర్ ఎక్స్ ప్రెస్ రైలును హైజాక్ చేసిన విషయం తెలిసిందే. ఈ హైజాక్ తో పాకిస్థాన్ ఆర్మీ స్పందించి స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. మిలిటెంట్ల చెరలో ఉన్న ప్రయాణికులను విడిపించేందుకు బలగాలను రంగంలోకి దింపింది. దాదాపు రెండు రోజుల పాటు -మిగతా 2 లో



## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

- జాకీ పెట్టిలేపినా బీఆర్ఎస్ లేవదు
- బండిసంజయ్

**కరీంనగర్,తరంగాలు:** రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో






## 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్
### మరో ముందడుగు చర్య దిశగా ట్రంప్?

**వాషింగ్టన్,తరంగాలు:** ఉద్యోగాల కోతలు, దేశాలపై సుంకాలతో దూకుడు పాలన సాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పదుల కొద్దీ దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నారని సమాచారం. -మిగతా 2 లో

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు
# అన్యాయం

- ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు
- పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును రేవంత్ రెడ్డి కోరుకున్నారు
- అందుకే అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించాం
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్



**హైదరాబాద్,తరంగాలు:** కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని -మిగతా 2 లో



## భానుడు భగభగలు

- రోజురోజుకూ మండిపోతున్న ఎండలు
- పలు జిల్లాల్లో 41 డిగ్రీల ఉష్ణోగ్రలు నమోదు

**హైదరాబాద్ ,తరంగాలు:** తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. భానుడు భగభగలతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. ఇవాళ, రేపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు కీలక ప్రకటన విడుదల చేశాయి. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని.. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమరావతి -మిగతా 2 లో

## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం

**హైదరాబాద్,తరంగాలు:** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు -మిగతా 2 లో



# రెండోసారి మళ్లీ నేనే సీఎం

(మొదటి తరువాయి)

సంక్షేమ పథకాల లబ్దిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం. తెలంగాణలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వ్యక్తులు జర్నలిస్టులు ఎలా అవుతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. ప్రభుత్వం గుర్తించిన పత్రికలు, మీడియా సంస్థలు, అక్కడ పని చేసే ప్రతినిధులు జర్నలిస్టులా లేకా కుటుంబాలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా అని ప్రశ్నించారు. వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకొని ఉంటున్నామని అన్నారు. లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. గతంలో ఛానల్స్ ఏదో సెటైరిక్ స్టోరీలు వేస్తే వాటిని ఆ ఛానల్స్‌ను కేసీఆర్ ఏడాది పాటు బ్యాన్ చేశారని గుర్తు చేశారు. అలాంటిది తాము ఎవర్నీ ఏమి అనడం లేదని తెలిపారు. కానీ జర్నలిజం ముసుగులో కొందరు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని వాటిని చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. అసలు జర్నలిస్టులు అంటే ఎవరని... వారిని అలా గుర్తింపు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. జర్నలిస్టు ముసుగులో చేసే కామెంట్స్‌పై అందరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి కొన్ని రెగ్యులరేషన్స్ తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇదో విష సంస్కృతిలా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్టు కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు రేవంత్. అందుకే దీనిపై అందరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. అవసరమైతే చట్టం తీసుకొచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. జర్నలిస్టు సంఘాలతో మాట్లాడాలని సూచించారు. జర్నలిజం ముసుగులో కొందరు చేసే వ్యక్తిగత కామెంట్స్‌ను చూస్తుంటే తనతోపాటు చాలా మంది బాధపడుతున్నారని అన్నారు రేవంత్. ఇదే విషయం ప్రజలకు పార్టీ కార్యర్తలకు తెలిస్తే బట్టలూడదీ రోడ్డుపైకి తీసుకొచ్చి కొడతారని హెచ్చరించారు. నీచమైన భాషతో వాళ్లు చేసే కామెంట్స్‌లో తన పేరు తీసేసి వాళ్లను ప్రోత్సహించే వాళ్ల పేర్లు పెట్టుకొని చూడలని సూచించారు. ఆ బాధ ఏంటో అప్పుడు తెలుస్తుందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి చూసీచూడనట్టు వెళ్లిపోతున్నామని ఇకపై ఉపేక్షిస్తే ఇది మరింత పెచ్చురిల్లితుందని ఆందోళన వ్యక్తం చేశారుజర్నలిస్టులపై అసెంబ్లీలో రేవంత్ చేసిన కామెంట్స్ ఆయన మాటల్లోనే...... "పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి వాటిని రికార్డు చేసి సోషల్ మీడియా పెడితే వాళ్లపై పోలీసులు కేసులు పెడితే మీకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో పెట్టిన ఆ భాషను ఒక్కసారి చూడండి అధ్యక్ష. 2014లో కొత్తగా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఛానల్స్‌లో ఏదో వెటకారంతో ఏదో వేస్తే ఏడాది బ్యాన్ చేశారు. చాలా మందిని జైల్లో పెట్టారు. ఇవాళ జైలుకు వెళ్లిన అమ్మాయి కూడా అప్పట్లో జైలుకు పోయి వచ్చారు. ఎవరు జర్నలిస్టులు అని నేను ఈ వేదికపై నుంచి అడగదలచుకున్నాను. ఐఅండ్‌పీఆర్ లేదా డీఐబీపీ ఆమోదించిన పత్రికలు ప్రసార సాధనాలు, వాళ్లు ఇచ్చే ఐడీ కార్డులు ఉన్న వాళ్లు జర్నలిస్టులా? ఎవడు పడితే వాడు ఏదో ట్యూబ్ పెట్టుకొని ఇష్టారాజ్యంగా అధ్యక్షా... ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడతున్నాం అధ్యక్షా... రక్తం మరుగుతుంది. ఏందా భాష అధ్యక్షా? నిజంగా మీరు మనుషులా అని అడగదలుచుకున్నాం. మీకు భార్య బిడ్డలు లేరా? తల్లిదండ్రులు లేరా, మీ అమ్మనో చెల్లినో ఇలా అంటే వింటారా అని నేను అడుగుతున్నాను ఈ అరెస్టును ఖండించినవాడిని. నా భార్యను బిడ్డను తిడుతుంటే నాకు నొప్పి అవుతుంది కానీ ఓ ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పిలేదా? మీరుఏ సంస్కృతిలో ఉన్నారని అడుగుతున్నాను. తోలు తీస్తాను ఒక్కొక్కడ్ని ముఖ్యమంత్రిగా చెబుతున్నాను. బట్టలు విప్పి రోడ్డు మీద తిప్పిస్తా. ప్రజాజీవితంలో ఉన్న మమ్మల్ని విమర్శించండి. విశ్లేషించండి. మా గురించి మాట్లాడండి. ఇంట్లో ఉన్న ఆడబిడ్డల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది. తెలంగాణ సమాజం ఇదేనా. ఈ చైతన్య ప్రాంతంలో ఎదురించి నిలబడిన వాడే మొనగాడు. ఆధిపత్యంపై కొట్లాడిన గడ్డ ఇది. ఈ సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని నోటికి వచ్చిన మాట్లాడించి వాటిని పోస్టు చేయించి ఇదేం పైశాచిక ఆనందం. వాళ్లు తిట్టిన తిట్లకు నా పేరు తీసి మీరు పెట్టండి. మీకు అన్నం తినబుద్ది అవుతుందేమో చూస్తాను. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే బలహీనమైపోయినట్టా అధ్యక్ష. అట్లా అనుకుంటున్నారా. ఓపిక పట్టిన. ఇంకా ఎంతమంది ఉన్నారో తెలియదు. నాకు చికాకు వచ్చిందని తెల్వదు. లక్షల మంది రోడ్లపైకి వచ్చి బట్టలిప్పదీసి కొడతారు. నేను వద్దంటున్నా కాబట్టి చట్టంపై గౌరవం ఉంది కాబట్టి ఏమనకుండా ఊరుకుంటున్నాం. చంద్రశేఖర్‌రావు మీ పిల్లలకు చెప్పుఇది మంచిది కాదు. మానసికంగా కుంగదీసి దెబ్బ తీయొచ్చని అనుకుంటున్నారేమో. అలా కుదరుదు. హద్దుదాటితే, మాట జారితే ఫలితం ఎలా ఉంటుందో మీరు అనుభవిస్తారు. పదవి ఎంతకాలం ఉందనేది కాదు. ఎట్ల ఉన్నామో అన్నదే నేను లెక్కగడతా. ఆత్మగౌరవం చంపుకొని లాలూచి పడి రాజకీయం నేను చేయను అధ్యక్ష. ఉన్నతం కాలం నిటారుగా ఉంటా, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. అవసరం అయితే చట్టాన్ని సవరించే పని చేస్తాం.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

(మొదటి తరువాయి)

చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

(మొదటి తరువాయి)

వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తతి ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు.

## భానుడు భగభగలు

(మొదటి తరువాయి)

వాతావరణ కేంద్రం ప్రకారం.. దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్ – యానాంలో ఆగ్నేయ, నైరుతి దిశగా దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి.ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ – యానాం:– శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :– శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. తెలంగాణలో కూడా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. శనివారం 8 జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే చాన్స్ ఉంది.. ఈ మేరకు ఆదిలాబాద్, జగిత్యాల, కొమురం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక.. నిన్న కూడా ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, మహబూబ్‌నగర్, మెదక్, రామగుండంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని వెల్లడించింది.

# తరచూ రాహుల్ వియత్నాం పర్యటన

(మొదటి తరువాయి)

ఎక్కువ సమయం గడుపుతున్నారని భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ మీడియా సమావేశంలో విమర్శించారు. 'రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారు? వియత్నాం వెళ్లారని విన్నాను. తన సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీలోనూ ఆయన ఇన్ని రోజులు ఉండటం లేదు. తరచూ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఆసక్తికరంగా ఉంది. నూతన ఏడాది సమయంలోనూ వియత్నాంలో ఉన్నారు. దాదాపు 22 రోజులు అక్కడ గడిపారు. ఆ దేశం పట్ల హఠాత్తుగా అంత ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందో చెప్పాలి' అని రవిశంకర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేతగా ఆయన భారత్‌లో అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను భాజపా చాలా కాలంగా రాజకీయ అస్త్రాలుగా మలుచుకుంటోంది. గతేడాది డిసెంబరులోనూ ఆయన వియత్నాం పర్యటనపై విరుచుకుపడింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంపై దేశమంతా సంతాపం వ్యక్తం చేస్తున్న వేళ.. కొత్త సంవత్సరం కోసం వియత్నాం వెళ్లారని ఆరోపించింది. కాంగ్రెస్ మాత్రం వీటిని కొట్టిపారేసింది. ఆయన ప్రైవేటు పర్యటనలను భాజపా రాజకీయం చేస్తోందని, ఒక వ్యక్తిగా ఆయనకు విదేశాలకు వెళ్లే హక్కు ఉందని స్పష్టం చేసింది.

# 214 మంది పాక్ సైనికులు హతం

(మొదటి తరువాయి)

జరిగిన రెస్క్యూ ఆపరేషన్ ముగిసిందని, 33 మంది మిలిటెంట్లను మట్టుబెట్టామని ప్రకటించింది. రైలులోని 21 మంది ప్రయాణికులతో పాటు నలుగురు సైనికులు చనిపోయారని పేర్కొంది. మిగతా ప్రయాణికులను క్షేమంగా తీసుకొచ్చామని ఉన్నతాధికారులు వెల్లడించారు. అయితే, ఈ ప్రకటనను బీఎల్ఏ ఖండించింది. ట్రైన్ హైజాక్ తర్వాత పాక్ ప్రభుత్వానికి 48 గంటల డెడ్ లైన్ విధించామని, ఆలోగా పాక్ జైళ్లలోని తమ వారిని విడుదల చేయకపోతే బందీలను చంపేస్తామని హెచ్చరించామని గుర్తుచేసింది. ప్రభుత్వం స్పందించకపోవడంతో డెడ్ లైన్ ముగియగానే తమ బందీలుగా ఉన్న 214 మంది పాక్ సైనికులను చంపేశామని వెల్లడించింది. పట్టాలను పేల్చివేసి జాఫర్ ఎక్స్ ప్రెస్ ను తమ కంట్రోల్ లోకి తీసుకున్నామని వివరించింది. ట్రైన్ లోని ప్రయాణికుల్లో పాక్ సోల్జర్లు కూడా ఉన్నారని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నామని, హైజాక్ చేసిన చోటునుంచి వారిని దూరంగా తరలించామని పేర్కొంది. తమ హెచ్చరికలను పాక్ ప్రభుత్వం లెక్కచేయకపోవడంతో గత్యంతరం లేక వారందరినీ మట్టుబెట్టామని బీఎల్ఏ ప్రతినిధి మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.

## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)

బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

# 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్

(మొదటి తరువాయి)



41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఒక ఇంటర్నల్ మెమో బయటికొచ్చింది. అందులో మొత్తం ఈ 41 దేశాలను మూడు గ్రూప్‌లుగా విభజించినట్లు సమాచారం. పది దేశాలతో ఉన్న మొదటి గ్రూప్‌లో అఎ÷–గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటివి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయ నున్నారని ప్రచారం. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలు అమలుచేయనున్నారని ఆ మెమోలో పేర్కొన్నారు. ఈ దేశాలకు పర్యటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా 26 దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ 'లోపాలను పరిష్కరించుకోవడానికి' ప్రయత్నాలు చేయకపోతే అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేయాలని యూఎస్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ మెమోలో ఉంది. ప్రస్తుతానికి ఈ జాబితాను అమెరికా మీడియా సంస్థలు ప్రచారం చేయగా.. ఇందులో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆమోదం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇలాంటి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాల ప్రయాణికులపై నిషేధం విధించారు. అప్పట్లో ఈ నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఇక, 2023లోనూ ట్రంప్ ఈ ప్రణాళికల గురించి ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపడితే గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా యెమెన్ వంటి దేశాల నుంచి పౌరుల రాకపై ఆంక్షలు విధిస్తానని తెలిపారు. దేశ భద్రతకు ముప్పు అని భావించేవారిని అమెరికాలోనికి ఎన్నటికీ రానివ్వబోమని అన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా పందుల సారయ్య

**కేసముద్రం,మార్చి 15, (తరంగాలు)**
ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన పందుల సారయ్య ను రాష్ట్ర అధ్యక్షులు పులిగిల్ల బాలయ్య ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ నత్తి కోర్నేల్ నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 30 సంవత్సరాలుగా చేస్తున్నామనీ, ఇట్టి ఉద్యమానికి ఎన్నో ఒడుదొడుకులు జరిగిన ఈ విషయమై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పుకు శిరసా వహిస్తూ అసెంబ్లీలో కమిటీని వేసారన్నారు. అదేవిధంగా షమీం అత్తరు ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ వేసి దానిపై సర్వే చేయించి వర్గీకరణ చేయించి మంత్రివర్గంతో ముసాయిదా తీర్మానం చేయించడం జరిగిందనీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ ప్రభుత్వానికి కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి మాదిగలు మాదిగ ఉపకులాలు ఎల్లవేళలా రుణపడి ఉంటాయనీ, అసెంబ్లీ ద్వారా చట్టబద్ధత కల్పించి అమలు చేయవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి దేశవ్యాప్తంగా అన్ని



రాష్ట్రాల్లో వర్గీకరణ అమలు చేయవలసిందిగా డిమాండ్ చేశారు .లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తామని, 1996లో వర్గీకరణ చేస్తానని ప్రకటించిన బిజెపి నాలుగు పర్యాయాలు అధికారులకు వచ్చి వారు ఇచ్చిన మాటను తుంగలో తొక్కారన్నారు. ఇలాంటి బీజేపీని ప్రజలు పాతాళని తొక్కే రోజు దగ్గరలో ఉందని, ఇట్టి విషయం బిజెపి ప్రభుత్వం అర్థం చేసుకోవాలి హితువు పలికారు. అలాగే తన నియమానికి సహకరించినటువంటి దళితరత్నం దొబ్బటి రమేష్, టి పి సి సి కార్యదర్శి



ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా పందుల సారయ్య

పాముల రమేష్, డాక్టర్ శరత్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, దయాకర్, రావుల మురళి,మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఘనపురపు అంజయ్య, మిట్టగడుపుల జలంధర్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గురువుల స్ఫూర్తితో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎదిగిన పూర్వ విద్యార్థులు





**-ఎస్ ఎస్ సి 2001-2002 పూర్వ విద్యార్థులు గురువులకు ఘనంగా సన్మానం**

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 15,(తరంగాలు):**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు సముద్రాల సోమనసయ్య, శిరం శెట్టి శ్రీధర్, సోన్నాయిల రాజ్ కుమార్, గురువుల స్ఫూర్తితో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందడం జరిగింది. పేద కుటుంబ, వ్యవసాయ కుటుంబం లో జన్మించిన విద్యార్థులు, ఉన్నంత చదువులు ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదువుకుంటూ ఉన్నంత విద్యలను పిహెచ్డి వరకు చదవడం జరిగింది. ఇటీవల కాలంలో నిర్వహించిన, డీఎస్సీ, గురుకుల పాఠశాలలో నిర్వహించిన పోటీ పరీక్షలలో ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించడం జరిగింది. ఈ ముగ్గురు విద్యార్థులు జాఫర గడ్ గ్రామానికి చెందిన సముద్రాల సోమ నరసయ్య, హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో ని కడిపికొండ మైనార్టీ గురుకుల పాఠశాలలో పీటీగా ఉద్యోగం చేయడం జరుగుతుంది. జఫర్ గడ్ గ్రామానికి చెందిన శిరంశెట్టి శ్రీధర్ డీఎస్సీ



లో పీటీగా ఉద్యోగం పొంది. జఫర్గడ్ మండలంలో తమ్మడపల్లి జి గ్రామంలో పీటీగా ఉద్యోగం చేయడం జరుగుతుంది. జఫర్గడ్ మండలంలో ని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన సోన్నాయేలా రాజ్ కుమార్ జనగామ జిల్లా కొడకండ్ల మండలం పెద్దబ్బాయి తండాల ఉద్యోగం చేస్తున్నాడు. కార్పొరేట్ పాఠశాలలో కాదు, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉద్యోగాలు సాధించవచ్చు అని పూర్వ విద్యార్థులు నిరూపించారు. గురువులను సన్మానించిన శిష్యులు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో(1997-98 - 2001-2002 ) 6నుండి 10వ. తరగతి చదివి ఉపాధ్యాయ కొలువులు పొందిన ముగ్గురు తమకు పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువలు,మెమొంటోలతో సత్కరించారు. మండల కేంద్రానికి చెందిన శిరంశెట్టి శ్రీధర్ , సముద్రాల సోమనర్సయ్య, తమ్మడపల్లి -జి గ్రామానికీ చెందిన సొన్నాయిల రాజ్ కుమార్ జఫర్ గడ్ ఉన్నత పాఠశాలలో 10వ.తరగతి వరకు విద్యనభ్యసించడం జరిగింది. తదనంతరం వీరు ఉన్నత విద్యాభ్యాసం సైతం పూర్తి చేసుకున్నారు. 2024 డీయస్సీలో ఈ ఇద్దరు ఉపాధ్యాయులుగా ఎంపికై జనగాం జిల్లాలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గురుకుల పాఠశా ల ఉపాధ్యాయుడు ఎంపికై గురుకుల పాఠశాల పనిచేస్తున్నాడు. తమ విద్యాభ్యాసానికి పటిష్టమైన పునాది వేసిన పాఠశాల స్థాయి గురువులను కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. బలమైన విద్యాపునాదులు ప్రాథమిక, హైస్కూల్ స్థాయిలో పడుతాయని,విద్యార్థులు క్రమశిక్షణను కలిగి ఇష్టపడి చదివిన వారే జీవితంలో రాణించగలుగుతారని అప్పటి గురువులు,పర్వీజ్, ఇంద్రారెడ్డి , మధుసూదన్ రెడ్డి,చంద్రకిషోర్ ,ఎస్.వి. రమణాచారి, దేవయ్య ,సిరాజుద్దీన్, .వెంకటాచారి సార్( వెంకన్న ) గురువులను కలిసి శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**

**గణపురం , మార్చి 15 తరంగాలు:**
రూపాయి కడితే 46 పైసలు మాత్రమే కేంద్రం తిరిగి ఇస్తుందని గతంలో చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రోజూ అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా నిధులు ఇస్తుందో అందరికీ అర్థమయ్యేలా చెప్పడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గణపురం మండల బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావ్ శనివారం కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ



రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిధుల కేటాయింపు పై అసెంబ్లీలో మాట్లాడడం హర్షించదగ్గ విషయమని నవీన్ రావు అన్నారు.ప్రపంచ బ్యాంకు నుండి హెల్త్ ఇన్స్టిట్యూట్ కోసం సహకరించిందని ముక్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఆన్ ది రికార్డు చెప్పి తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కృశి చేస్తుందని చెప్పారని అన్నారు.

# కోట గుళ్ళు దేవాలయంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్ పూజలు





**గణపురం మార్చి 15 తరంగాలు:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, శ్రీ భవాని సహిత గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# డబ్ల్యూటీఎల్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు ,పెన్నులు బహూకరణ



**కేసముద్రం, మార్చి 15, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ (డబ్ల్యు.టి.ఎల్.ఎం. ) ట్రస్ట్ ఆధ్వర్యంలో విలేజ్ కేసముద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా డబ్ల్యూ .టి .ఎల్ .ఎం. వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి మరియు పిల్లి సరిత మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్ కొరకు సిద్ధపడుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు లోను కాకుండా ప్రశాంతమైన మనస్సుతో ధైర్యంగా ఎగ్జామ్స్ రాసి, మంచి మార్కులు తెచ్చుకొని తమ తల్లిదండ్రులను, గురువులను సంతోషపరచే విధంగా మంచి ఫలితాలు పొందుకోవాలని తెలియజేశారు. విద్యార్థులను ప్రోత్సహించే విధంగా సేవలందించినందుకు ట్రస్ట్ బాధ్యులకు స్కూల్ హెచ్.ఎం. చీకటి వెంకట్రామ్ నరసయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చేతి సంతోష్ దాసరి ప్రశాంత్ మరియు ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య,ఉపాధ్యాయులు బి. లింగమూర్తి, టి. నాగమణి, జి. రోజా రాణి, ఈ. శ్రీనివాస్, కె .రమేష్, జె. శిరీష, ఎస్ .సుధాకర్, యు .సుజాత మరియు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టరాదు.

**ఉద్యోగ నియామకాలు వెంటనే ఆపకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధమే.... ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ.**

నిన్న శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక మండల తహసిల్దార్ ఆఫీసు ఎదురుగా 2 వ రోజు జరుగుతున్న రిలే నిరాహారదీక్షలకు మద్దతుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి సంఘీభావంగా విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన జరిగింది,2 వ రోజు రిలే నిరాహార దీక్షలకు ముఖ్య అతిథిలుగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ,గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు



గుగులోతు కిషన్ నాయక్ ప్రారంభించారు,అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు వెల్లడించగానే దేశంలో మొట్ట మొదటిగా ఎస్సీ వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి ఏ బి సి డి గ్రూపులుగా చేయకుండా 3 గ్రూపులుగా ప్రకటించడం సభభూ కదన్నారు, రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామకాలను వర్గీకరణ పూర్తిగా చట్టం చేసిన తర్వాత నే ఉద్యోగ ప్రకటన చేస్తానని హామీ ఇచ్చి, ఇప్పుడు ఫలితాలను వెల్లడించి మాదిగలను మోసం చేశారన్నారు .రాష్ట్రంలో 10 మంది మాదిగ ఎమ్మెల్యే లు ఉన్న మాదిగలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదన్నారు,వెంటనే రిజర్వేషన్ ప్రకారంగా మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలన్నారు,వెంటనే ఉద్యోగ నియామకాలు ఆపకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్, విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెలగోల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రచార కార్యదర్శి కందిపాటి బిక్షపతి,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు శేషం కిరణ్ కుమార్, ప్రైవేటు లెక్చరర్ ఫోరం జిల్లా అధ్యక్షులు నీలం వెంకన్న, వీహెచ్పీఎస్ జిల్లా నాయకులు జెర్రిపోతుల నారాయణ జలేంద్ర చారి, శ్రావణ్ ,సోని,సమ్మక్క, కల్యాణి,మంగా,సలీం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభను అడ్డుకుంటాం

## ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్



**జఫర్గడ్:మార్చ్ 15, (తరంగాలు)**
ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ యాకన్న రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలనీ మరియు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోయిన ఇంకా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు.. విద్యార్థులకు అండగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడు ఉంటుందని తెలియజేశారు .ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వస్తున్న విషయం తెలిసినదే కానీ గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు బకాయిలను విడుదల చేసిన తర్వాత స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అడుగు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.. లేని పక్షాన సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని వారు అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీకాంత్, హరీష్,పవన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 15,(తరంగాలు):**
మండలంలోని తిమ్మాపుర్ గ్రామంలో పెండ్లి స్వామి కుమార్తె సహస్ర వివాహం హరీష్ తో జరుగగా వివాహ మహోత్సవానికి తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటుగా అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు పై ప్రత్యేక తరగతులు

## భవిష్యత్తు కృత్రిమ మేధస్సు పై ఆధారపడి ఉంటుంది....ఎం ఈ ఓ




**కేసముద్రం, మార్చి 15, (తరంగాలు)**
కృత్రిమ మేధస్సు( ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) ఏ ఐ పైలెట్ ప్రాజెక్టు కింద కే సముద్రం మండలంలోని ఇంటికన్నె ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేయడం జరిగింది. కృత్రిమ మేధస్సుపై పాఠాలు బోధించే ల్యాబ్ ను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ 3 వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులు పాఠ్య- సహా పాఠ్య అంశాలతో పాటు కృత్రిమ మేధస్సు పై పరిజ్ఞానం ఉండుటకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సూచించారు. రానున్న కాలంలో భవిష్యత్తు అంతా కృత్రిమ మేధస్సు పై ఆధారపడి ఉంటుందని అన్నారు. రోబోలు వార్తలు చదవడం ఇంటి పనులు చక్కదిద్దడం లాంటి కీలకమైన పనులన్నీ కూడా మనుషులతో సంబంధం లేకుండా యంత్రాలతోటే నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల సంపత్ రెడ్డి, ఇంటికన్నె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి, శారదాబాయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి, హెూమ్ జి, ఇంటికన్నె గ్రామ కార్యదర్శి సరితా రెడ్డి, మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు అలాగే యువజనులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది





**-తిడుగు, సాగరం గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి బస్సు సర్వీస్ ఏర్పాటు**
**-ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ ఆగకూడదు**
**-గ్రామానికి త్వరలోనే బీటి రోడ్డు మంజూరు**
**-రేపు జరిగే ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలి**
**-ఎన్నో రోజులుగా తిడుగు, సాగరం గ్రామాల ప్రజల కోరిక మేరకు ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ఏర్పాటు చేసినట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.**




**జఫర్గడ్ ప్రతినిధి,మార్చ్ 15, (తరంగాలు)**
లోని మండలం తిడుగు గ్రామంలో వరంగల్ బస్టాండ్ నుండి గర్నేపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్గడ్ వరకు ఏర్పాటు చేసిన నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిడుగు, సాగరం గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీస్ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న విషయాన్నీ గుర్తించి ప్రత్యేకంగా ఆర్టీసీ డీఎంకిబస్సు సర్వీస్ ప్రాముఖ్యతను వివరించి బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ ఆగకూడదని ఆర్టీసీ డీఎంకి సూచించారు. తిడుగు గ్రామంలో ఇప్పటికే 35లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు ఇచ్చానని, అలాగే 5లక్షలతో ఓపెన్ జిమ్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే గ్రామానికి బీటి రోడ్డు, మహిళా కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తిడుగు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాదని వెల్లడించారు. రేపు జరిగే బహిరంగ సభను అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దా కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య, పాక్స్ చైర్మన్ కర్ణాకర్ రావు, మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి బాబు, మాజీ సర్పంచ్ సంపత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు భాషా, హరి ప్రసాద్, కృష్ణమూర్తి, యూత్ నాయకులు మణికంఠ,నవీన్, వినయ్ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతరజిల్లా దొంగ అరెస్ట్ చేసిన మహబూబాబాద్ పోలీసులు







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**
అంతర జిల్లా నేరస్తుడు పూన్నేం. రాజు అరెస్ట్, వివిధ జిల్లాలో 11 కేసు లలో ని 108 గ్రాముల బంగారం స్వాధీనం.మహబూబాబాద్ డీఎస్పీ శ్రీ ఎన్ తిరుపతిరావు మాట్లాడుతూ ఈరోజు మధ్యాహ్నం 01 గంటల సమయంన సిసిఎస్ ఇన్స్పెక్టర్ హాతిరం మరియు వారి సిబ్బంది , ఎస్సైలు తాహెర్ బాబా, గోపి మరియు కురవి పోలీస్ స్టేషన్ ఎస్సై గంద్రాతి సతీష్ లు కురవి ఏరియా లో పెట్రోలింగ్ చేయుచుండగా కురవి బస్టాండ్ దగ్గర ఒక వ్యక్తి అనుమానస్పదం గా కనిపించి అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అతను పగటి పూట ఇళ్లలో దొంగతనాలు చేయు వ్యక్తి పున్నెం రాజు సన్నాఫ్ ముత్తయ్య, 35 సంవత్సరాలు ఆర్వో మాదారం గ్రామం, కారేపల్లి మండలం అని తెలిసి విచారించగ అతను జులై, 2024 సంవత్సర నుండి మార్చ్, 2025 వరకు చేసిన చోరీలు చెపుతు

1) కురవి పోలీస్ స్టేషన్ తేజవత్ తండా, కంచర్లగూడెం లో- 01

2) కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, ఖమ్మం లో- 05 దొంగతనాలు,

3)కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, ఖమ్మం లో -03 దొంగతనాలు,టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధి , భద్రాద్రి కొత్తగూడెం లో -02 దొంగతనాలు, అన్ని కలిపి మొత్తం చేసిన 11 దొంగతనాలు, 11 కేసు లు ఒప్పుకోగా అతని నుండి 108 గ్రాముల బంగారం జప్తు చేయడమైంది. అంతర జిల్లా దొంగ ని పట్టుకొని ఇన్ని కేసు లను చేదించిన ఇన్స్పెక్టర్ హాతిరం, ఎస్ఐలు తాహెర్ బాబా, గంద్రాతి సతీష్, గోపి మరియు సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపిఎస్ మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు అభినంధించి వారికీ రివార్డ్స్ అందచేశారు.

# బడ్జెట్లో దళితుల జనాభా దమాషా ప్రకారం నిధులు కేటాయించాలి

## -కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి.




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**
బయ్యారం మండలం శనివారం నాడు కెవిపిఎస్ బయ్యారం మండల స్థాయి సమావేశం నిడిగొండ చంటి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి. ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బడ్జెట్లో దళితుల జనాభా ధమాషా ప్రకారం నిధులు కేటాయించాలి కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటలకు సిద్ధం కండి .రామ్మూర్తి పిలుపు.మార్చి 19న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో దళితుల జనాభా దమాషా ప్రకారం నిధులు కేటాయించాలని చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన విధంగా దళిత నిరుద్యోగులకు 12 లక్షల రూపాయలతో అంబేద్కర్ అభహస్థం ఇస్తామని ప్రకటించిందని దానికి ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదన్నారు.ఏటా 750 కోట్ల రూపాయలు అంబేద్కర్ అభయహసం స్కీమ్ ఇస్తామన్నమాట నిలబెట్టుకోలేదన్నారు .దళితుల కోసం మూడు కార్పొరేషన్లు నియమిస్తామన్న మాట నీటి మూటలుగా మారిందన్నారు. కుల దురంకార హత్యలు పెట్రేగిపోతున్నాయని కులాంతర వివాహియతుల రక్షణ చట్టం కోరుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేయాలని ఇటీవల నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టులో ప్రణయ్ హత్య కేసులో కుల దురంకారులకు చంప చెల్లుమనే తీర్పు వచ్చిందన్నారు ఈ తీర్పు అట్టడుగు వర్గాలకు ఒక ధైర్యాన్ని భరోసానిస్తుందని తీర్పు పట్ల కెవిపిఎస్ హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు ఏప్రిల్ నెలలో మహనీయుల మాసంగా ప్రకటించుకుని పులే అంబేద్కర్ జన జాతర నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్. సిరిగిరి బుజ్జిబాబు. నిడికొండ మారప్ప. బొబ్బిలి. శ్యాంసుందర్. కళ్యాణ్ .సాయి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL/2022/83463
Tharangalu Daily News Paper

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు





**-పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (144) సెక్షన్ అమలు.**

**-ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు 9492585375,**

**మాహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**

జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. శనివారం నాడు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ , సంబందిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (46) సెంటర్లలో బాయ్స్ (4189), గర్ల్స్ (4005), మొత్తం (8194) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. అలాగే ఎక్కడా కూడా మాస్ కపింగ్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. అలాగే 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్ లో మాత్రమే పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశాలను నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. హాల్ టికెట్ల డౌన్లోడ్ విషయం, సెంటర్ల వివరాలు తదితర అంశాల కోసం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, నెంబర్, 9492585375, లకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీఓ గణేష్, డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, డిపిఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, మహబూబాబాద్, తొర్రూర్ మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, రవీందర్, డిపోస్టల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ)..కె వీరబ్రహ్మాచారి.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి15 (తరంగాలు)**

జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సాగునీరు అందించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్ లో వ్యవసాయ, సాగునీటి పారుదల శాఖ అధికారులతో కలిసి సాగునీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి సరఫరా కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు, కొన్ని కొన్ని చోట్ల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు, జిల్లాలోని కెనాల్స్,బోర్ వెల్స్, ఇతర సాగునీటి వనరులను సంరక్షించాలని, సాగునీరు సరఫరా లో రైతులకు రైతులకు మధ్య కొన్నిచోట్ల ఘర్షణలు జరుగుతున్నాయని అలాంటి సంఘటనలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రస్తుతం జిల్లాలో సాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేవని రానున్న రోజుల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక బృందాలు నిత్యం అందుబాటు ఉంటు వాటర్ సోర్సెస్లను పరిశీలిస్తూఉండాలని సూచించారు,ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఇరిగేషన్ ఎస్ఈ స్వర్గం నరసింహారావు, ఇరిగేషన్ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వేసవి కాలం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.జి.మురళీధర్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి15 (తరంగాలు)**

రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నందున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు "వడదెబ్బకు" గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.జి .మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

**లక్షణాలు:**

వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు.




**ప్రథమ చికిత్స:** వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.

**జాగ్రత్తలు:**

వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.

**గమనిక:** ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## కేహెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ.





**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, ఆత్మకూరు మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరె బిక్షపతి, మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి,బిఆరెస్వి మండల అధ్యక్షులు చంచు నాగరాజు, మండల నాయకులు కొండపల్లి అబ్బసాయిలు, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,ఎండీ అజిమూద్దీన్,ఎండీ అహ్మద్, యాస మహేందర్ రెడ్డి,పంజాల రాజు, గట్టు విశాల్,ఎండీ యూనూస్, ఎలిమినేటి మచ్చ గిరి, జెట్ట మహేష్, కొమ్రాజుల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## చెల్లాచెదురైన కులాలను గొడుగు లాగా దగ్గరకు ఐక్యం చేసిన పోరాటయోధుడు "మాన్యవర్ కాన్షీరామ్"





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**

బహుజన రాజ్యాధికార సృష్టికర్త మన్యవర్ కాన్షీరామ్ 91 జయంతి కార్యక్రమాన్ని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీఎస్పీ పార్టీ జిల్లా ఇన్చార్జులు ఎల్ విజయ్ కాంత్, దారా ప్రసాదరావు పాల్గొని కాన్షిరాం చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రాజ్యాధికార ప్రదాత.అంబేద్కర్ కలలకు ఆచరణ రూపం రాజ్యాధికారమే లక్ష్యంగా రాజకీయ భయమేరుగాని పోరాట యోధుడు,ఓట్లు మావి సీట్లు మీవా.? ఇక పై చెల్లదు ఇక పై సాగదు.? అంటూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర నిర్వహించి ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఒక మహిళాను మహారాణిని చేసి,నలుగు సార్లు ముఖ్యమంత్రి పీఠం మిద కూర్చోబెట్టిన రాజకీయ బుధుడు కాన్షిరాం అని అన్నారు. ఎలాంటి అవకాశాలు నోచుకొని కనీసం గ్రామపంచాయతీ అరుగులు ఎక్కని 600 బహుజన కులాలను ఏకం చేసి అసెంబ్లీ పార్లమెంట్ పంపించిన ఘనత కాన్షిరాంది అటువంటి మహనీయుడికి నేటికీ భారతరత్న అవార్డులు ప్రకటించకపోవడం బాధాకరమనే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నగరం నాగన్న,జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీను,జిల్లా కార్యదర్శి గూగులోతు నరేష్,డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షులు భాషిపంగు మహేందర్, గులగట్టు హేమంత్,గుడ్డేటి మనోజ్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనంపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలన

**-పరిశీలించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం**



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలోని రెసిడీషిన్నల్ బాలికల పాఠశాలలో శనివారం రోజు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మధ్యాహ్నం భోజనంనీ పరిశీలించారు. పిల్లలకు మెరుగైన భోజనాన్ని మెనూ ప్రకారం అందజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం





**ఆలేరు ఆర్సీ,మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో కొండపల్లి ముత్యాలు ఇంటి దగ్గర నుండి వనం చంద్రయ్య ఇంటి వరకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో శనివారం రోజు సీసీ రోడ్డు పనులు ప్రారంభం అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, నాయకులు కొండపల్లి ముత్యాలు, మొలుగు ఉపేందర్, పెద్దిటి అంజిరెడ్డి, దొంతరబోయిన భాస్కర్,మజ్జిగ రవీందర్,బద్దుల వెంకన్న, ధీగోజు సురేంద్రచారి, పోలేపాక గణేష్,కొండపల్లి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

### కొప్పుల హరిదీప్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు





**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామం మధిర సిద్ధాపురం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు కానుకుంట్ల రామనర్సయ్య పెద్ద కుమార్తె అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మురళీ మృతిచెందారు. ఈ ఇరువురు మరణ వార్త విన్న వెంటనే కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఒక్కోక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థికసహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, పల్లెర్ల మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి,ఆత్మకూరు మాజీ ఎంపిటిసిలు యాస కవిత ఇంద్రారెడ్డి, మేడి లక్ష్మీ రామలక్ష్మయ్య,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, సోలిపురం వెంకట్ రెడ్డి,సోలిపురం పద్మ, నాతి రాజు, గడ్డం సతీష్, లోడి ప్రదీప్, ఎలెందర్,కంబాలపల్లి సురేందర్, కనుకుంట్ల మచ్చగిరి, కొమ్ము రాజు ,మచ్చగిరి, దండు ప్రసన్న, మంగ శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు యాట మల్లేష్, దండు మల్లేష్ ,దండు నవీన్, శశి ,మధు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి వీఆర్ రెడిమిక్స్ ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ పంచాయతీ మధిర సిద్దాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయినా పల్లెర్ల గ్రామ పారిశుద్ధ్య కార్మికుడు కనుకుంట్ల రామనర్సయ్య పెద్దకూతురు అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు వీఆర్ రెడిమిక్స్ 5000 మరియు సోలిపురం ముత్యం రెడ్డి 5000 మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి 3000 సోలిపురం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ మేడి లక్షిరామలక్ష్మయ్య, నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, కంబాలపల్లి సురేందర్, కనుకుంట్ల, మచ్చగిరి, కొమ్ము రాజు, మచ్చగిరి, దండు ప్రసన్న, మంగ శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు యాట మల్లేష్, దండు మల్లేష్, దండు నవీన్, శశి ,మధు, తదితరులు పాల్గొన్నారు.

# అత్మకూరు(ఎం)మండలంను కరువు మండలంగా ప్రకటించాలి

### -సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామం మధిర పోసానికుంటలో భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలు. శనివారం రోజు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి ఎండిన పంటపొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ప్రభుత్వం ముందు చూపు లేకుండా,యాసంగి సీజన్ ప్రారంభంలో రైతులను అవేర్ నెస్ చేసి ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే టట్టు చేయలేకపోవడం, అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకపోవడం ,నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉంది అని అన్నారు. అధికారులు యుద్ధప్రాతిపదికన ఆత్మకూరు (ఎం) మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి , నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 ల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తమ్మల సత్యనారాయణ రెడ్డి, బడికె ఐలయ్య, నెమ్మాని నరసయ్య, సామ వెంకటరెడ్డి, వేపూరి బుగ్గ రాములు, ఏ జయమ్మ, ఎం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### -మృతుడు చామల రమేష్





**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారిపై తిమ్మాపురం ఎక్స్ రోడ్డు వద్ద ద్విచ్రవాహనాన్ని డి కొట్టిన టిఎస్ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకునీ గాయపడిన వ్యక్తిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గాయపడిన వ్యక్తి మృతి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పూర్వపరాలను పరిశీలించితే హైదరాబాద్2 డిపో బస్సు హైదరాబాద్ నుండి మద్రిపెడ బంగ్లా కు వెళుతున్న సమయంలో ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం ఎక్స్ రోడ్డు వద్ద ద్విచక్రవాహనాన్నీ డీ కొట్టింది. ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి చామల రమేష్ కి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి. మృతుడు చామల రమేష్ (34) తిమ్మాపురం గ్రామస్థుడుగా గుర్తించారు. మృతుని కుటుంబం కడుపేద కుటుంబం అని రేక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి అని గ్రామస్తులు అంటున్నారు. మృతునికి అనారోగ్యంతో బాధపడుతున్న తండ్రి యాదయ్య, తల్లి లక్ష్మమ్మ,ఒక భార్య ఉమా,ముగ్గురు పిల్లలు (ఒక్క కూతురు ఇద్దరు కుమారులు) ఉన్నారు. మృతుడు సెంటరింగ్ పనికిపోతూ.. భార్య ఆత్మకూరు లోని ప్లాస్టిక్ డబ్బాలను ఫౌడర్గా మార్చే కంపెనీలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వారని గ్రామస్తులు అన్నారు. మృతుని కుటంబానికి గ్రామస్తులు తమకు తోచిన రీతిలో ఆర్థిక సహాయం అందిస్తునట్లుగా సమాచారం. మృతుని కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యేకి, ప్రభుత్వానికి పత్రికాముఖఃగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# జిల్లా వ్యాప్తంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలు, కాగడాల ప్రదర్శనలు జరుపుదాం

### -దక్షిణాదిపై బలవంతంగా రుద్దాలనుకుంటున్న త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిద్దాం

### -ప్రగతిశీల యువజన సంఘం పి.వై. ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్




**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** భారత దేశ స్వాతంత్ర్య కోసం 23ఏళ్ల వయసులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వేగుచుక్కలు భగత్ సింగ్, రాజగురు,సుఖదేవుల 94వ వర్ధంతి సభలు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన వాడ వాడల జరపాలని ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ యువతకు పిలుపునిచ్చారు. ఆలేరులోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన పి.వై. ఎల్. జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమార్ మాట్లాడుతూ వ్యాపారం కోసం వచ్చి ఈ దేశ ప్రజలని బానిసలుగా చేసి 200 ఏళ్ళు పాలించిన బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి, తమ అమూల్యమైన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి వీరమరణం పొందిన భగత్ సింగ్ తన సహచరులు రాజగురు, సుఖదేవులు ఈ దేశ యువతకి ఆదర్శమని, తమ స్వార్థం మాత్రమే చూస్కొని బ్రతుకుతున్న ఈనాటి యువత దేశం కోసం దేశ ప్రజల కోసం ఎలా బతకాలో భగత్ సింగ్ ని చూసి నేర్చుకోవాలని, మతం పేరుతో యువతని పక్కదారి పట్టిచ్చి, ఈ దేశాన్ని వెనక్కి నెట్టివేస్తున్న బీజేపీ , ఆర్.ఎస్.ఎస్. నిజమైన భావజాలాన్ని యువతరం అర్థం చేసుకోవాలనీ, మన దేశంతో ఏ విధంగా పోటీ పడలేని పాకిస్తాన్ ని బూచిగా చూపించి, పాకిస్తాన్ మనల్ని ఏదో చేస్తుంది అనే అబద్ధపు ప్రచారాన్ని చేస్తూ దేశ సమస్యల నుండి ప్రజల దృష్టి మరల్చుతున్నారనీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో 50రూపాయలు ఉన్న డాలర్ విలువ నేడు 87రూపాయలకు పెరిగిందనీ, 50 రూపాయలు ఉంటేనే రూపాయి ఐ.సీ.యూ.లో చేరింది అన్న నరేంద్ర మోడీ ఇప్పుడు 87 కి చేరితే, హిందూ ముస్లిం గొడవలతో ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారని, నిరుద్యోగం, పెట్రోల్,డీజిల్ ధరల పెరుగుదల తద్వారా నిత్యావసర ధరలు పెరుగుదల, మతపరమైన హింసా లాంటి ఎన్నో సమస్యలు దేశంలో ఉంటే ఎప్పటి లాగే ఏదో ఒక కొత్త విషయాన్ని తెచ్చి పక్కదారి పట్టించే ప్రక్రియలో భాగంగా త్రిభాషా విధానాన్ని ముందుకు తెచ్చాడని, ఉత్తర భారతాన తెలుగు, తమిళ్ లాంటి భాషలు లేనప్పుడు దక్షిణాన హిందీ ఎందుకనీ, మాతృభాష రక్షణ కోసం తప్పనిసరిగా ఉద్యమించాలని, బలవంతంగా హిందీని రుద్దాలని చూస్తే తిరుగుబాటు తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. అదే విదంగా అధికారంలోకి వచ్చి కేసీఆర్ పాలనకు భిన్నంగా మేం పరిపాలిస్తాం అన్న రేవంత్ రెడ్డి కేసీఆర్ బాటలోనే నడుస్తున్నాడనీ, ఇచ్చిన ఆరు గారెంటీలను గంగలో కలిపాడని, యువతకు ఉద్యోగ కల్పన, అది ఆలస్యమైతే నిరుద్యోగ భృతి ఇస్తానని 14నెలలు గడిచినా ఏదీ ఇవ్వకుండా మోసం చేశాడని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఉద్యమించాల్సిన కర్తవ్యం యువతపై ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, కోశాధికారి పగడాల శివ, జిల్లా నాయకులు దడిగే కృష్ణ, ఆకుల కృష్ణ,పోతగల నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు గుదే యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి పార్లమెంట్ నాయకులు టి మురళీధర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామం బిజెపి మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ తల్లి గుదే యాదమ్మ (తేదీ:14-03-2025) శుక్రవారం రోజున అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. శనివారం రోజున బిజెపి జిల్లా నాయకులు పాల్గొని మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వారి కుటుంబాన్ని పరామర్శించిన బోనగిరి పార్లమెంటరీ బీజేపీ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, దయ్యాల కుమారస్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి

**-ఆత్మకూరు(ఎం)మెయిన్ రోడ్డుపై ధర్నా చేసిన బిఆర్ఎస్ నాయకులు**



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రమంలోని ప్రధాన రహదారిపై బీఆరెస్ పార్టీ ఆద్వర్యంలో దర్న కార్యక్రమం చేయడం జరిగింది. అసెంబ్లీలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డిపై వేసిన సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని ప్రధాన రహదారిపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు బిసు చందర్ గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిపై సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎండిపోతున్నటువంటి పంటలను ప్రభుత్వం పరిశీలించి రైతులకు వెంటనే నష్టపరిహారం క్రింద 25000 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతుల పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వానికి దున్న పోతు మీద వాన పడినట్లు వ్యవహరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూరెళ్ళ గ్రామ తాజామాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పల యాదవ్, జిల్లా నాయకులు కోరె భిక్షపతి,మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి, ఆత్మకూరు(ఎం)తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత, పల్లెర్ల గ్రామ తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, మహిళా మండల ఉపాధ్యక్షురాలు నాయిని శశికళ, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, కొండపల్లి అబ్బసాయిలు, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పల్లెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, రహీంఖాన్ పేట మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి, గొడ్డేటి శ్రీనివాస్ యాదవ్, ఎలిమినేటి ఎలేందర్, మాద సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,ఎండీ అహ్మద్, చిన్నం ఇస్త్రారి,జోగు స్వామి, చుంచు చంద్రయ్య,కదిరె నవీన్,ఎలిమినేటి మహేష్, బూడిద వెంకటేష్,పల్లెర్ల గ్రామ యూత్ అధ్యక్షులు యాట మల్లికార్జున్, పంజాల రాజు,జెట్ట మహేష్ ,కొమ్రాజుల ఉదయ్, ఎలిమినేటి మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు లేక ఎండిపోయిన వరి పంటతో ఆర్థికంగా నష్టపోయి కన్నీటి పర్యంతమైన రైతులు.

**-పట్టించుకోని ప్రభుత్వం**

**-ఎకరానికి 50 వేలు నష్టపరిహారం చెల్లించాలి**

**ఏ ఐ -కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి**




ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు): రాష్ట్రంలో వేలాది ఎకరాలలో వరిసాగు చేసిన రైతులు,సాగు నీరు అందక చేతికొచ్చిన పంట కళ్లముందే ఎండిపోతుంటే,పెట్టిన పెట్టుబడులు మొత్తం నేలపాలవుతుంటే దిక్కుతోచని రైతులు తట్టుకోలేక కన్నీటి పర్యంతం అవుతుంటే రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్షపతి విమర్శించారు. శనివారం నాడు మోటాకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామంలో ఎండిపోయిన వరిచేలను ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కార్యవర్గం ప్రతినిధి బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వరి పంటలు ఎండిపోవడం అనేది రైతులకు పెద్ద సమస్యగా మారిందని పాలకులు మాత్రం ఏమాత్రం బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ముఖ్యంగా భువనగిరి, ఆలేరు ప్రాంతంలో పూర్తి కావల్సిన బునాదిగాని కాలువ,బస్వాపురం, పిలాయిపల్లి,గందమల్ల ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడంలో పాలకులు విఫలం చెందారని దాని ఫలితంగానే నేడు భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులకు ఈ దుస్థితి పట్టిందని విమర్శించారు. బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేయడం ఉన్న బోర్లు ఎండిపోవడం,
పెట్టినపెట్టుబడి, రైతు చేసిన శ్రమ అంతా ఇంతా కాదని ఈ పరిస్థితులలో ఎండిపోయిన వరి ఎకరానికి యాభై వేలు నష్టపరిహారం చెల్లించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పున్నపురెడ్డి రాఘవ రెడ్డి, పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, నాయకులు చిర బోయిన కొమురయ్య, బడికే ఉపేందర్, వంగాల నర్సింహారెడ్డి, వంగాల మధుసూదన్ రెడ్డి,ఊరడి రామ చంద్రు,ఆకుల కృష్ణ, రావి రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ బిజెపి వైపు

**-భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్**




**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం భారతీయ జనతా పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోవడంతో సంతోషం వ్యక్తపరుస్తూ గెలుపొందిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు శుభాకాంక్షలు ఓటు వేసిన మేధావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 15 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పరిస్థితి ప్రజలకు పూర్తిగా అర్థమైందని, ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ను వద్దనుకుంటున్నారని, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత పూర్తిగా తేట తెల్లమైందని అన్నారు. ప్రజలు ఇటు కాంగ్రెస్ను అటు బిఆర్ఎస్ ను వద్దనుకొని భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయమని, రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎలక్షన్లలో అవి స్థానిక సంస్థలైన కావచ్చు, పంచాయతీ, మున్సిపల్ జి హెచ్ ఎమ్ సి, ఇతర ఏ ఎలక్షన్ అయినా కూడా రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే 8 మంది ఎంపీలతో, ఇప్పుడు గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలతో రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చాలా పటిష్టంగా తయారవుతుందని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తన సత్తా చూపుతోందని అన్నారు. ఈ విజయం పూర్తిగా కార్యకర్తల సమిష్టి విజయమని, గెలుపు కోసం శ్రమించిన ప్రతి కార్యకర్త ఇలాగే పూర్తి విశ్వాసంతో పని చేయాలని, ప్రపంచంలోనే కోట్లాదిమంది సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అంటూ ఇప్పటికే భారతీయ జనతా పార్టీ 30 నుంచి 40 శాతం ఓటింగ్ శాతాన్ని పెంచుకుందని, ఇకపై ఎవరు ఊహించని విధంగా ఓటింగ్ శాతం పెరిగే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. ఒకవైపు టిఆర్ఎస్ పార్టీ వాళ్లు బిజెపి కాంగ్రెస్ ములాఖత్ అయిందని, మరొకవైపు కాంగ్రెస్ పార్టీ వాళ్లు బిజెపి బిఆర్ఎస్ మూలాఖత్ అయిందని చెప్పుకొని అటు బిఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి భారతీయ జనతా పార్టీ విజయానికి పరోక్షంగా సహాయ పడ్డాయని అన్నారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అంటే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, అటు బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో, ఇటు 15 నెలల కాంగ్రెస్ పరిపాలనలో నాయకులు ఒకరినొకరు తిట్టుకోవడం తప్పితే ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని, జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ మోడీ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రగతి సాధ్యపడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మి ప్రధాని మోడీ సారథ్యంపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తున్నారని, ఈ ఎమ్మెల్సీ విజయమే అందుకు నిదర్శనమని అన్నారు. ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా భారతదేశాన్ని నిలబెట్టడానికి మోడీ పడుతున్న శ్రమకు ఫలితంగానే దేశ ప్రజలు ఆయనను మూడవసారి ప్రధానిగా ఎన్నుకున్నారని, అందుకే తెలంగాణ ప్రజలు కూడా భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గుచూపి తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం ఒకవైపు సామాన్య ప్రజానీకం, మరొకవైపు మేధావి వర్గం కూడా భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని, ఆకర్షితులయ్యారు అనడానికి ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయ దుందుభి మోగించిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలే నిదర్శనమని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించడానికి శ్రమించిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు, భారతీయ జనతా పార్టీ పై విశ్వాసంతో ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# నర్సరీనీ పరిశీలించిన జిల్లా విజిలెన్స్ అధికారులు



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని గ్రామ పంచాయతీ నర్సరీని జిల్లా విజిలెన్స్ మేనేజర్ మందడి ఉపేందర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం వారు పలు సూచనలు చేశారు. వీరివెంటా జిల్లా విజిలెన్స్ అధికారి ఆదిత్య,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ డి శ్రీశైలం గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ బి స్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ఆత్మకూరు(ఎం)మండలంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు నూతన కార్యవర్గం ఎన్నిక



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రకటించిన హామీలు సి.పి.యస్ ఎత్తివేత ఓ.పి.యస్ అమలు,పెండింగ్ డీఏలు విడుదల,నూతన పిఆర్సి అమలు తదితర డిమాండ్ల పరిష్కారంతో పాటు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ఉన్నత విద్యకు అడ్డంకిగా ఉన్న మెమో నెంబర్ 26559 ను రద్దుపరిచి జీవో నెంబర్ 342 ను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి యాదగిరి, ఎర్రబెల్లి నాగమల్లు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సూరారం సత్యంల సమక్షంలో ఆత్మకూరు(ఎం)మండలం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక చేయనైనది. ఆత్మకూరు(ఎం) మండల శాఖ నూతన కార్యవర్గం: అధ్యక్షులు: నల్లస్వామి,హేడ్మాస్టర్ పిఎస్ తుక్కాపూర్, ప్రధాన కార్యదర్శి: కోక వేణు ఎస్జీటీ పి.ఎస్ పల్లెర్ల,వర్కింగ్ ప్రెసిడెంట్: దేవసరి మత్స్యగిరి, ఎస్ఏ జడ్పీహైస్కూల్ కూరెళ్ళ,ఉపాధ్యక్షులు:1.డి హచ్చు నాయక్,ఎస్ఏ జడ్పీహైస్కూల్ పల్లెపహాడ్,2.జి అండమ్మ ఎస్ఏ జడ్పీహైస్కూల్ కూరెళ్ళ,

# మానవత్వం పరిమళించిన మంచిమనిషికి శిరస్సు వంచి వందనం




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**

ఎవ్వరు తోడు లేని ఆ..అవ్వకు తానే..దేవుడిచ్చిన బిడ్డ లా తోడయ్యాడు.నిలువనీడలేని అవ్వకు తాను స్వయంగా ముందుండి ఇంటిని నిర్మించి ఇచ్చి గూడయ్యాడు.ఏడు సంవత్సరాలుగా ఏ..అవసరం వచ్చినా అండగా నిలిచి ఆ..అవ్వకు అవసరం..ఆకలి తెలియకుండా తానే బుక్కెడు బువ్వయ్యాడు.పండుగొస్తే తన..కుటుంబంతో సహా వచ్చి పలకరించే బంధువయ్యాడు.ఆయుష్షు తీరి ఆ..అవ్వ మరణిస్తే. హెూళీపండుగను కూడా పట్టించుకోకుండా పరుగును వెళ్ళి.అంతిమయాత్రలో పాడె మోసి.ఆ...నలుగురు లో తాను ఒక్కడయ్యాడు.ఆ..అవ్వ నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి చెందిన చీకటి ఉపేంద్ర.ఆ..అనాద మహిళకు దేవుడిలా కలిసిన బిడ్డ ప్రస్తుతం మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్.సుమారు ఏడు సంవత్సరాల క్రితం దేవేందర్ నెల్లికుదురు ఎస్ఐ గా పనిచేసిన సమయంలో ఉపేంద్రమ్మ కన్నీటి కష్టాలు ఆయన దృష్టికి రావడంతో చలించిపోయారు. నాటి నుండి నేటిదాకా ప్రతిసందర్భంలోనూ అవ్వకు తోడుగా. నీడగా నిలిచాడు.శుక్రవారం ఉపేంద్రమ్మ అనారోగ్యంతో మరణించింది. వార్త తెలిసిన వెంటనే హెూళీ వేడుకలను అర్ధాంతరంగా వదిలేసి, పరుగున ఆలేరు వెళ్ళాడు. అంతిమయాత్రలో పాడెమోసి ఆ..నలుగురిలో ఒక్కడిగా మారి కన్నీటితో నివాళి అర్పించి అవ్వ కు అంతిమ వీడ్కోలు పలికారు.ఈ..సంఘటన ప్రతి ఒక్కరిని కదిలించింది.., మనసులను కరిగించింది.., సిఐ దేవేందర్ గొప్ప మనుసుకు ప్రతి ఒక్కరూ చేతులెత్తి దండం పెట్టేలా చేసింది.

# ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ఫలితాలు విడుదల



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**

టాలెంట్ టెస్ట్ ఫలితాలను విడుదల చేసిన మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో.మార్కుల వివరాల కోసం ప్రాదానోపాద్యాయులను సంప్రదించాలని సూచించిన ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు, మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు వీరేందర్, వంశీ,వినోద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

## ఉపాధి హామీ పనిచేస్తు వడదెబ్బకు గురై మరణించిన కూలీలకు 25లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డీఆర్డీఏ పిడి టి నాగిరెడ్డికి వినతిపత్రం అందచేత**



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):**
ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయిన రామన్నపేటకు చెందిన శ్యామల లింగమ్మ, రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మలకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు, జాతీయ ఉపాధిహామీ కార్మికులకు కూడా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఉపాధి హామీ పని ప్రదేశంలో నీడ కోసం టెంటు వేయాలని, త్రాగడానికి మంచినీరు ఏర్పాటు చేయాలని, ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు ఏర్పాటుచేయాలని, వడదెబ్బకు గురి కాకుండా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు కూలీలకు రోజువారిగా అందించాలని, కార్మికులందరికీ నూతన పనిముట్లు ఇవ్వాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయమే పని ప్రారంభించి 11 గంటలలోపు పని ముగించాలని, చేసిన పనికి వారంవారం వేతనము చెల్లించాలని, కనీస కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డి.ఆర్.డి.ఏ పిడి టి నాగిరెడ్డికి శనివారం రోజు మెమోరండం ఇవ్వడం జరిగింది.

## కానుకుంట్ల రామనర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన తాజామాజీ జడ్పీటీసీ కె నరేందర్ గుప్తా




**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా మరియు పల్లెర్ల తాజామాజీ ఎంపిటిసి సొలిపురం మల్లారెడ్డిలు శనివారం రోజు కానుకుంట్ల రామ నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- ఆర్థిక సహాయం అందచేసారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఏ ఆపదలోనైన అండగా ఉంటామని అన్నారు.

## భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**
భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్ ఆదేశాల మేరకు అసెంబ్లీ సాక్షిగా ప్రజల తరఫున ప్రశ్నించిన ప్రజా గొంతుక మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ నియంతృత్వ వైఖరిని ఖండిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో ధర్నా నిర్వహించి , రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలంటూ డిమాండ్ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు కార్యక్రమంలో భారాస నాయకులు మర్నేని వెంకన్న,తెల్ల శ్రీనివాస్,లునవత్ అశోక్,జెర్రిపోతుల వెంకన్న గౌడ్, నాయిని రంజిత్,మర్నేని రఘు,ఎండి సలీం,దాసరి రవిష్,నీలేష్ రాయ్,బొడ లక్ష్మణ్,మానాది రాజేష్,బాణోత్ రాము నాయక్,పుచ్చకాయల రామకృష్ణ,దాము నాయక్,ప్రసాద్ ,అమీర్ ఖాన్ ,అంజి ,ప్రశాంత్ నవీన్ ,ఉదయ్ ,అజయ్,మురళి ,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కుల సాధనకై చలో మానుకోట

**-బోడ రమేష్ నాయక్...**
**-లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్.**
**-తేజావత్ జైల్ సింగ్ నాయక్.మండల అధ్యక్షులు సీరోల్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**
నిన్న సిరోల్ మండలం తేజావత్ జైల్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో రేకుల తండా గ్రామపంచాయతీలో జరిగిన సమావేశంలో ఈనెల 29 న మానుకోటలో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే చలో మానుకోట సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. అదేవిధంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గెలిచిన లంబాడి సామాజిక వర్గం ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా లంబాడీల మాతృభాషా ఆయన గోర్ బోలి ను గుర్తించి రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కుల వర్గీకరణలో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి తండాల, గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100% అమలు చేయాలని అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియం ను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ హాస్టల్ లలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తేజావత్ మల్సూర్ నాయక్ తేజావత్ ప్రసాద్ నాయక్ నెహ్రూ నాయక్ తేజావత్ సామా నాయక్ తేజావత్ నామా నాయక్ తేజావత్ విజయ్ నాయక్ తేజావత్ ధ్వల్లి తేజావత్ సోనియా తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురై చనిపోయిన ఉపాధి కూలీ నర్సమ్మకు రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి



**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్**



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయినందుకు ప్రభుత్వము వెంటనే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కటికల రామచంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాజపేట మండల కమిటీ ఆధ్వర్యంలో వడదెబ్బతో చనిపోయిన నరసమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ఉపాధి హామీ పని ప్రదేశాన్ని కూడా సందర్శించిన అనంతరం పౌల్, రామచంద్రం మాట్లాడుతూ రెక్కాడితే డొక్కనిండని అనేక మంది నిరుపేదలు ఎండనక వాననక ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. కానీ పని ప్రదేశంలో కూలీలకు నిలువ నీడ లేక, సరైన మౌలిక వసతులు లేక అనేక ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వము రోజు కూలి 300 రూపాయలు నిర్ణయించినప్పటికీ కొలతల కారణంగా కూలీలు ప్రస్తుత ఎండాకాలంలో ఎంత పని చేసిన 150 రూపాయలు దాట్టడం లేదని అన్నారు. చేసిన పనికి వారం వారం డబ్బులు చెల్లింపులు చేయాల్సి ఉండగా నెలలు గడిచిన కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వము పని ప్రదేశంలో ప్రమాదాలకు గురై మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించే విధంగా ప్రమాద బీమా సౌకర్యం తీసుకురావాలని డిమాండ్ చేసినారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయి కాబట్టి ఉదయం పూటనే పని పెట్టి,పని ప్రదేశంలో టెంట్లు వేసి, సరిపడ నీళ్లు తాగడానికి అందించి, కూలీలందరికీ ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, రెండుసార్లు హాజరు తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో సరూప, బాలమ్మ, సత్యలక్ష్మి, మమత, మల్లేష్ , ఉప్పలయ్య , బాల్ రెడ్డి, శ్రీను సత్తయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యను గాలి కొదిలేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**-డి ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర నాయకులు కేలోత్ సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్.**
**-మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించి వారి సమస్యలు తెలుసుకొని - అప్పటికప్పుడు ప్రిన్సిపల్ తో మాట్లాడి కొన్ని తాత్కాలిక సమస్యలను పరిష్కరించడం జరిగింది.**
**-బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించకపోతే విద్యార్థి ప్రతిఘటన తప్పదు.**
**-ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు సొంత భవనం కేటాయించాలి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్రంలో వృత్తి విద్యను ప్రభుత్వం గాలికి వదిలేసిందని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు కేలోత్ సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్ లు అన్నారు ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల విద్యార్థి డి ఎస్ ఎఫ్ ఐ నేతలకు ఫోన్ చేసి సమస్యలు వుందని తెలపడంతో అక్కడికి చేరుకొని ప్రభుత్వ ఐటిఐ కళాశాలను సందర్శించి కొన్ని తాత్కాలిక సమస్యలను సూపరింటెండెంట్ సమక్షంలో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సాయి కుమార్,సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ వృత్తి విద్య ను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని, విద్యార్థుల సంఖ్య రోజురోజుకు క్రమంగా తగ్గిపోతుందని అవేదన వ్యక్తం చేశారు.అన్ని రంగాల కంటే ఉపాధి కల్పనలో వృత్తి విద్యా రంగం కీలకమైందని, అలాంటి రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించడం లేదని మండిపడ్డారు.జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30% బడ్జెట్ కేటాయించాలని, దీనిపై స్థానిక ఎమ్మెల్యేలు మాట్లాడాలని లేనియెడల విద్యార్థుల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు సొంత భవనం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు అజ్మీర వీరన్న, పట్టణ నాయకులు సందీప్, దీక్షిత్, వరుణ్,వినయ్,పవన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిపై

# విధించిన సస్పెన్షన్ను ఎత్తివేయాలి





**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం**

**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శనివారం రోజు ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకుంట్ల జగదీశ్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసిస్తూ భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన ర్యాలీ మరియు బస్టాండ్ వద్ద సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై ధర్నా మరియు నిరసన ర్యాలీ ,దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలలో పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తెలంగాణ ప్రజల పక్షాన ప్రజా గొంతుకై తనదైన శైలిలో రైతుల కోసం తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి గలం విప్పుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కక్షగట్టి ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని,స్పీకర్ పట్ల సీనియర్ శాసనసభ్యుడైన జగదీశ్ రెడ్డి అమర్యాదగా ప్రవర్తించలేదు. సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరఫున వివరణ కానీ,సస్పెన్షన్‌కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డి వివరణ కానీ తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్‌పై నిర్ణయాన్ని పునఃపరిశీలించి, సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్,పి ఎ సి ఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, పట్టణ,మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి,మాజీ జడ్పీటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి ,నిల ఓం ప్రకాష్, అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,చిందాం మల్లికార్జున్,ఇటబోయినా గోపాల్, తుమ్మల పాండు, సిరిపంగా సుభాష్, అందే శంకర్, బాబులు, అంజాద్,కటిక జంగయ్య, నక్కల చిరంజీవి యాదవ్, వీరేశ్ యాదవ్,సురేష్ యాదవ్,తాడురి భిక్షపతి, రత్నపురం పద్మ,సింగిరెడ్డి నర్సిరెడ్డి, వెల్దుర్తి రఘునందన్, బర్రె రమేష్, ఏనబోయిన జహంగీర్, పెంట నితీష్ ,బురుగు లక్ష్మారెడ్డి, సాబర్కర్ వెంకటేశ్, సిల్వర్ మధు, పల్లెపాటి రవికుమార్, కుశంగల జంగయ్య, శ్రీశైలం,శగంటి నరసింహ,రహీమ్, నిలగొండ శివ,మోత్కుపల్లి అజయ్,హెరేకర్ నాగరాజు, ఇస్మాయిల్,దర్గాయి గణేష్, అమీర్, హరికిషన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్, వాళ్లపూ విజయ్, దండ బోయిన బాలరాజు, దోసపాటి హరీష్, ఇర్ఫాన్,మోతే మనోహర్,నాగారం నరేష్, వెంకటేష్ ,ఆనంద్, తదితరులు ఉన్నారు.

## శ్రీ సత్య లయన్స్ హాస్పిటల్

# ప్రపంచ గ్లాకోమా వారోత్సవాలు

**-డాక్టర్ బానోతు మోతిలాల్ నాయక్ జాయింట్ డైరెక్టర్ తెలంగాణ ఆరోగ్యశాఖ.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)**

ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా శనివారం మహబూబాబాద్ పట్టణంలోని శ్రీసత్య లయన్స్ కంటి -హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ దారావత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు (వైద్య శిబిరం ) నిర్వహించారు. గ్లకోమా అనేది కంటిలోని ఆప్టిక్ నరానికి నష్టం కలిగించే ఒక కంటి వ్యాధి. ఈ వ్యాధి సంక్రమిస్తే క్రమంగా దృష్టిని కోల్పోయేలా చేస్తుంది. ఇది సాధారణంగా ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు చూపించకపోయినా, తప్పకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకొని జాగ్రత్త వహించాలి.


**గ్లాకోమా సమాచారం / కారణం**

కంటిలోని ద్రవం సరిగా పారుదల కాకపోవడం వలన కంటిలోపల ఒత్తిడి పెరగడం వల్ల ఆప్టిక్ నాడి దెబ్బతింటుంది దానివలన గ్లోకోమా వ్యాధి వ్యాపించి చూపు కోల్పోయే ప్రభావం ఉంటుంది. ఈ వ్యాధికి ప్రారంభ దశలో గ్లోకోమాకు ఎలాంటి లక్షణాలు ఉండకపోవచ్చు కానీ, అది అభివృద్ధి చెందడం మొదలైతే కంటిచూపు మసకబారడం, పరిధియ దృష్టి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనికి నివారణ చికిత్స కంటి చుక్కలు, మందులు, లేజర్ చికిత్స మరియు శస్త్ర చికిత్స ద్వారా గ్లూకోమాను నియంత్రించవచ్చు. కంటికి ఒత్తడి తగ్గించడం ద్వారా దృష్టిని కాపాడుకోవచ్చు.

**నివారణ పద్ధతులు**

కంటిలో వచ్చే గ్లాకోమా కుటుంబ చరిత్ర ఉన్నవారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. మధుమేహం, అధిక రక్తపోటు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు గలవారు గ్లోకోమా ప్రమాద గురించి తెలిసి దానికి సంబంధించిన మాత్రలు వేసుకోవాలి. కంటికి సంబంధించిన గాయాలు మరియు కొన్ని మందులు గ్లోకోమాకు కారణం కావచ్చు కాబట్టి వాటిని ఏ విధంగా నియంత్రించాలో పరిసర ప్రాంతాలలో ఉండే డాక్టర్లను సంప్రదించి వాటి నియమ, నిబంధనలు, నివారణ గురించి తెలుసుకోవాలి.గ్లోకోమా వ్యాధి ఎంత సాధారణంగా అంటే ఇది ఒక సాధారణ కంటి వ్యాధి. ఇది ఆప్టిక్ నరాల దెబ్బ తినడానికి దారితీస్తుంది. అదేవిధంగా కళ్ళ నుంచి మెదడుకు సమాచారం చేరవేసే ఆప్టిక్ నరాల దెబ్బతినవల్ల దృష్టిలోపం ఏర్పడి సరిగ్గా కనిపించదు. దానికి ముందే డాక్టర్ని సంప్రదించి అవగాహనగా తెలుసుకొని చికిత్స చేసుకోవాలి. దృష్టి నష్టం తాత్కాలింగా లేదా శాశ్వతంగా ఉండడం వలన కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బానోత్ మోతిలాల్ నాయక్ ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బానోతు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ గ్లాకోమా అనేది ఎంత సాధారణంగా కంటి చూపును నాశనం చేస్తుందో, బిపి మనిషికి ఏ విధంగా వస్తుందో అదే విధంగా కంటిలోని నరాలని దెబ్బతీస్తుంది. దానివలన చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. దాదాపుగా సమాజంలో 40 సంవత్సరాలు దాటిన వారికి వందలో 40 మందికి, మరియు 80 సంవత్సరాలు దాటిన వారిలో ప్రతి వంద మందిలో 90 మందికి ఈ గ్లాకోమా వ్యాధి వచ్చే ఆస్కారం ఉంటుంది. సుమారు మన తెలంగాణ రాష్ట్రంలో నాలుగు నుంచి ఐదు లక్షల మందికి ఈ వ్యాధి ఉంటుంది. కానీ వారు కంటి పరీక్షలు చేయిపించుకోకపోవడం వలన వారికి వ్యాధి ఉంది అనే విషయం తెలవదు. ఒక హైదరాబాద్ పట్టణంలోనే లక్ష మంది ఉండొచ్చని అంచనా వేసిన ఆరోగ్యశాఖ. కావున ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఈ వారం రోజులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈరోజు చివరి రోజు కావడంతో మహబూబాబాద్ జిల్లాలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2006 నుంచి ఆరోగ్యశాఖ నందు జాయింట్ డైరెక్టర్గా కొనసాగుతూ రాష్ట్రమంతా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాను. ఇంకా 3 నెలలలో నా పదవీ విరమణ కార్యక్రమం ఉంటుంది ఈ సందర్భంగా మహబూబాబాద్ లో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఇన్ని సంవత్సరాల నా ఉద్యోగ సమయంలో మహబూబాబాద్ కి ఏదో చేయాలనే తపనతోనే ఉండేవాడిని, ఆ అవకాశం ఈరోజు మహబూబాబాద్ జిల్లాలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బానోత్ మోతిలాల్ నాయక్ ని కంటి హాస్పిటల్ యాజమాన్యం, మేనేజింగ్ డైరెక్టర్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ మోతిలాల్ నాయక్ ని సన్మానించడం జరిగింది. ఈ గ్లోకోమా అవగాహన సదస్సు కార్యక్రమంలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ డాక్టర్ కవిత, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, పిఆర్ఓ మోహన్ నాయక్, కంటి సహాయ వైద్యులు బానోతు లక్ష్మణ్, ఆంగోతు అఖిల్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్ రాజశేఖర్, ఏఎన్ఎం దివ్య, సానియా, గణేష్, గ్లాకోమా వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న జాటోత్ సుజాత హరీష్ నాయక్



**కేసముద్రం,మార్చి 15, (తరంగాలు)** వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని లక్ష్మీనరసింహ స్వామి వారిని శనివారం కేసముద్రం పట్టణ మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ సుజాత-హరీష్ నాయక్ లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులిద్దరు తమ కుమారులు రాజశేఖర్ నాయక్ అభిషేక్ నాయక్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేసుకొని,కేసముద్రం మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంపన్నులై ఉండేలా ఆ దేవుడి ఆశీస్సులు మెండుగా మండల ప్రజలకు ఉండాలని కోరుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్ల ప్రారంభం

**మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, మరియు ం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 15 (తరంగాలు)** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిన్న నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు గౌరవ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాసంగి మొక్కజొన్న పంటలకి రాష్ట్ర ప్రభుత్వం 3 వేల రూపాయలు ప్రకటించాలి



**చెన్నారావుపేట మార్చి 15 (తరంగాలు)** యాసంగి మొక్కజొన్న పండించిన రైతుల పంటలకు మద్దతు ధర 3000 రూపాయలు మద్దతు ధర ప్రకటించాలి , మొక్కజొన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి, మధ్య దళారుల చేతిలో మోసపోతున్న రైతులు శనివారం స్థానిక చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న పంటలకి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర 3 వేల రూపాయలు ప్రకటించాలని ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మధ్య దళారుల చేతిలో రైతులు కనీస మద్దతు ధర లేక మోసపోతున్నారని పెట్టిన పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి ఉందని అన్నారు, పెరిగిన ఎరువుల ధరలు పెరిగిన వ్యవసాయ కూలీ రేట్లు రైతుకు ఏమి మిగిలే పరిస్థితి లేదని ఆయన అన్నారు, చిన్న, సన్న కారు రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని మండిపడ్డారు తెచ్చిన పెట్టుబడులు పెరిగిపోతున్నాయి తప్ప రైతుకు మిగిలేది ఏమీ లేదని అన్నారు పెట్టుబడి ధరలు బాగా పెరిగిపోయాయని అన్నారు కనీస మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు .

## కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతర సందర్భంగా పార్టీ ప్రభ బండి





**చెన్నారావుపేట మార్చి 15 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతర సందర్భంగా పార్టీ ప్రభ బండిని గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టే తిరుపతిరెడ్డి మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాసరెడ్డి ముఖ్య అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఉపాధ్యక్షుడు సందీప్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అందే వెంకటేశ్వర్లు. పెరుమాండ్ల మల్లారెడ్డి .వట్టే రవికిరణ్. సామల సంపత్. వట్టే భరత్ రెడ్డి. బొమ్మెర కొమ్మలు పులి సారయ్య కట్కూరి రాజిరెడ్డి.తదితరులు ఉత్సవంగా పాల్గొన్నారు.

## గుడి నిర్మాణం కొరకు విరాళం అందజేసిన ఉపాధ్యాయురాలు..



**చెన్నారావుపేట మార్చి 15 (తరంగాలు)**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర హెూలీ పర్వదినాన ప్రారంభమైంది. కోనపురం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఉపాధ్యాయురాలు పనిచేస్తున్న శ్రీదేవిబిరామ సుధాకర్ లు గుడి నిర్మాణం కొరకు 30 వేలా 116 విరాళం అందజేశారు. వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని లక్ష్మి నరసింహ స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని పూజారి దీవెనలు అందజేశారు అనంతరం దేవాలయం కమిటీ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా మాజీ జవాన్ ముద్దసాని వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ఆలేరు ఆర్సీ, మార్చి 15(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జవాన్ ముద్దసాని వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేయించి శాలువాలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి,సామ నరేందర్ రెడ్డి,రామలక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, రహీమ్,నాగయ్య శ్రీనివాస్,సురేందర్, ప్రసన్న, మహేష్, నరేష్,స్వామి మౌర్య, నవీన్, శశి, మధు ,తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లలో వేగం పెంచరిడి

కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.
పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష.



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
పన్ను వసూళ్లలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.శనివారం డిప్యూటీ కమిషనర్లు పన్నుల అధికారి తో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి వేగవంతంగా వస్తువులు చేయడానికి తగ సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతుందని కేవలం 15 రోజులు మాత్రమే పన్నులు వసూలు చేయడానికి అవకాశం ఉందని కావున రెవెన్యూ అధికారులు సిబ్బంది నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కమిషనర్ అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్ పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దొంతి కంచుకోటలో ప్రభ బండ్ల ప్రభంజనం

**చెన్నారావుపేట మార్చి 15 (తరంగాలు)**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా శు క్రవారం ఉదయం హెూలీ పురస్కరించుకొని సాయంత్రం గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతర ప్రారంభమైంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా చెన్నారావుపేట మండలం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కంచుకోట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తమ తమ ప్రాబల్యం చాటుకునేందుకు ఖాదర్ పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ కేతడి వీరారెడ్డి మొగిలి వెంకట్ రెడ్డి సిద్ధన రమేష్ లు జండా ఊపి ప్రారంభించారు. కంచుకోట గ్రామాలైన ఖాదర్ పేట గొల్లపల్లె పార్టీ శ్రేణులు అభిమానులు చిరుత భజన కోలాటం కర్ర సాధన మహిళలు నృత్యం చేస్తూ డీజే డప్పు చప్పుల మధ్య కిక్కిరిసింది. పార్టీ శ్రేణులు బాణ సంచా టపాసులు పేలుస్తూ ఊరేగింపుతో బయలుదేరి తెల్లవారు జామున



శనివారం ఉదయం 10 గంటల వరకు కిలోమీటర్ పొడవునా గిర్నిబావి శివారు కేంద్రానికి ప్రభ బండ్లు తరలివచ్చాయి. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంపీ బలరాం నాయక్ 11 గంటలకు చేరుకోగానే పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బానసంచ టపాసులు పేల్చి స్వాగతం పలికి ప్రతి యొక్క ప్రభ బండి ముందు పార్టీ కార్యకర్తల మధ్య టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఆయన వెంట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కేతిడి వీరారెడ్డి, మొగలి వెంకట్



రెడ్డి, సిద్ధన రమేష్, కూస సుదర్శన్ పటేల్, గూడ మహేందర్, కూస వెంకట్ రెడ్డి, ఉప్పుల దేవేందర్, పెండ్లి రాజేందర్, పెంతల రాజు, చాపల మధుకర్, పెండ్లి ఐలయ్య, మల్లయ్య, నిలుగొండ సూరయ్య, కూస సాయిబాబు, గూడ రమణారెడ్డి, అరిగెల రాజేష్, రాజుకుమార్, పెద్ది చంద్రయ్య, చెవ్వ యాదగిరి, మల్లయ్య, కడుదూరి రాజు, కూస కుమారస్వామి, కేశపాక మల్లయ్య, కూస రవి, సింగిరెడ్డి రవి, కూస సాయి, కేశపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఏకే 47 లోడ్ చేసి భక్తులను బెదిరించడం దుర్మార్గం





తుపాకులు లోడ్ చేసిన దృశ్యాలు




-కొమ్మాల జాతర నిర్వహణలో ప్రభుత్వం విఫలం
-అధికార పార్టీకి పోలీసులు పల్లకి మోయడంతో భక్తులు విలవిల
-పోలీసుల తీరుపై మండిపడ్డ పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట మార్చి 15 తరంగాలు-:**
అడవిలో నక్సలైట్లను కూంబింగ్ నిర్వహించినట్లు దర్శనం కోసం వచ్చిన భక్తులపై పోలీసులు ఆయుధాలను వారి వద్ద ఉన్న ఏకే 47 తో సహా మిగతా ఆయుధాలు లోడ్ చేసుకొని భక్తులను భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. వివరాల్లోకి వెళితే ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్న గీసుగొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర హెూలీ పండుగ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభ బండ్లను జాతరకు తీసుకొని వెళ్లి స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. గురువారం రాత్రి నుండి మొదలైన ప్రభ బండ్ల ర్యాలీ శుక్రవారం ఉదయం దుగ్గొండి మండలం గిర్నిబావికి చేరుకున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గిర్ని బావిలో జరిగిన లాఠీచార్జి పూర్తిగా జాతర నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి లాటిచార్జికి నిరసనగా ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జాతర నిర్వహణ ముందు ఆల్ పార్టీ మీటింగ్లో చెప్పిన విధంగా శుక్రవారం ఉదయం 11 గంటల వరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభబండ్లను 11 గంటలకు బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ప్రభ బండ్లు వెళ్లాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కానీ దానికి విరుద్ధంగా కాంగ్రెస్ నాయకులు మధ్యాహ్నం రెండు గంటలు దాటినా కూడా వారి ప్రభ బండ్లు కదలక పోవడంతో భక్తులు, వృద్ధులు చిన్నారులు రాత్రి నుండి నిద్రాహారాలకు దూరమై తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదేమిటని ప్రశ్నించిన బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలపై పోలీసులు విచక్షణ రహితంగా లాటిచార్జ్ చేశారని వాటర్ గ్యాలన్లు భాష్పవాయువు తో పాటు మరింత ముందుకు వెళ్లి పోలీసులు ఏకే 47 తో సహా వారి ఆయుధాలను లోడ్ చేస్తూ భక్తులను బి.ఆర్.ఎస్ కార్యకర్తలను నాయకులను బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన తప్పుకు భక్తులు, బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలను బలి చేయడం ఎంతవరకు సమంజసం అని పోలీసులను ప్రశ్నించారు. పోలీసులు నిర్ణయించిన ప్రకారమే ఉదయం 11 గంటల వరకు బి ఆర్ ఎస్ ప్రభబండ్లను పంపిస్తామని మాట తప్పారని భి.ఆర్.ఎస్ కార్యకర్తలు ఓపికగా ఎదురుచూసినా లాటిచార్జి చేయడం హేయమైన చర్య అని అన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి వేలాదిమంది భక్తులు ఎదురు చూస్తుంటే కాంగ్రెస్ ప్రభ బండ్లకు వత్తాసు పలుకుతూ తాశ్చరం చేస్తుంటే ప్రశ్నించిన బి ఆర్ ఎస్ కార్యకర్తలపై లాటిచార్జి చేయడం సిగ్గుచేటు అన్నారు. అడవిలో నక్సలైట్లను కూంబింగ్ నిర్వహించినట్లు భక్తులపై ఆయుధాలను ఎక్కుపెడుతూ ప్రభుత్వం ఆజ్ఞతో పోలీసులు చర్యలు చేయడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పెద్ది తెలిపారు. పదేళ్లలో ఎన్నడూ లేని నిర్బంధాలను ప్రజలు చూస్తున్నారని లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని అన్నారు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే పోలీస్ ఉన్నతాధికారులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈరోజు చర్యలకు భవిష్యత్తులో ప్రతి చర్యలు ఉంటాయని క్షమాపణ చెప్పకుంటే పరిహాసనం తప్పదని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. గత కొన్ని నెలలుగా పోలీస్ అధికారుల చర్యలు దాస్టికాలు దాడులపై పోలీస్ కమిషనర్ కు స్వయంగా లేక బాధితులు ఫిర్యాదుల ద్వారా విజ్ఞప్తి చేసినా పట్టింపు శూన్యమని అన్నారు. బక్తులపై బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలపై అత్యుత్సాహం కనబరిచి అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ లాఠీచార్జి చేసిన ప్రతి ఒక్క పోలీస్ అధికారిని గుర్తుంచుకుంటామని భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

# టీఎన్జీవోస్ డైరీ ఆవిష్కరించిన వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ నూతన డైరీ ని ఆవిష్కరించారు.అనంతరం సంఘ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపిన కలెక్టర్ సత్య శారదా దేవి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర మరువలేనిదని అదేవిధంగా టీఎన్జీవోస్ సంఘ బాధ్యులందరూ తమ సంఘ అభివృద్ధితోపాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని



పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తి ధర్మంతో పాటు విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే పరిష్కారానికి చొరవ తీసుకుంటామని అదేవిధంగా ఉద్యోగులందరూ సమిష్టిగా పనిచేసే జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పతములో ముందు ఉంచాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమా నాయక్, ఉపాధ్యక్షులు దుర్గారావు,గద్దల రాజు సిటీ యూనిట్ అధ్యక్షులు శంకేసి రాజేష్,జిల్లా బాధ్యులు రజనీకాంత్, గణేష్,వంశీ, యాకూబ్ నాయక్,రజిత, మానస, రాజేశ్వరి లలిత, లిఖిత, అర్జున్ సతీష్, సుమన్,జోసఫ్,రవీందర్, ముజాహిద్,అజయ్, అశోక్,వినోద్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన










**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పైలెట్ ప్రాజెక్టు కింద**

**-నేటి నుండి జిల్లాలోని 11 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం**

**-వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా బోధనను ప్రారంభించిన కలెక్టర్**

**చెన్నరావుపేట,15 మార్చి, తరంగాలు:** ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు,తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు వరంగల్ జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ ప్రతినిధి,15 మార్చి,తరంగాలు:** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత




చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ



రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.ఎస్ ప్రభబండిని ప్రారంభించిన నాయకులు





**నర్సంపేట మార్చి 15 తరంగాలు:** కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర ప్రారంభోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండలంలోని ఈర్య తండా గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ప్రభబండిని మాజీ ఎంపీపీ జక్క అశోక్ సీనియర్ నాయకులు బాల్నే వెంకన్న యువ నాయకులు కంది కృష్ణ చైతన్యరెడ్డి లు శుక్రవారం పార్టీ జెండా ఊపి ప్రభబండిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ జున్నుతుల మహేందర్ రెడ్డి మూడు రమేష్ అజ్మీర రాజ్ కుమార్ ఎడ్ల మల్లయ్య కుసుమ నరేందర్ కందగట్ల సాంబయ్య గుగులోత్ రాజేందర్ బోడ మురళి నాయక్ సుమన్ రాథోడ్ తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదర్ నగర్ లోని ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి మార్చి 15 తరంగాలు:** హైదర్ నగర్ లోని ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసం లో ఉపవాసం ఉండి నియమ నిష్ఠలతో ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసుకుంటారు అని ఈ కార్యక్రమం లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. అల్లా దయతో అందరూ ఆయురారోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, టిఆర్ఎస్ నాయకులు సిందం శ్రీకాంత్, ఎర్రబల్లి సతీష్ రావు, శ్రీనివాస్, మొహమ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఎప్పుడూ అండగా ఉంటుంది



**కూకట్ పల్లి మార్చి 15 తరంగాలు:** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఎప్పుడూ అండగా ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని బేగంపేట డివిజన్లో శనివారం రోజున కాంగ్రెస్ కార్యకర్త ఫర్వేజ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి రమేష్, ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా అందరిని చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ సీరియల్ నాయకులు యూత్ నాయకులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సత్యం ని సన్మానించిన సిపిఐ నాయకులు



**కుత్బుల్లాపూర్ మార్చి 15 తరంగాలు:** నూతనంగా ఎమ్మెల్సి గా ఎన్నికైన సత్యం ని నేడు సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఉద్యమకారుడు,ప్రజా ఉద్యమాలను నిర్మించి జైలు జీవితం అనుభవించి అనేక అటుపోట్లు వచ్చినప్పటికి పార్టీ సిద్ధాంతం తో పని చేస్తున్న క్రమశిక్షణ కలిగిన నాయకుడు సత్యమన్నా అని అన్నారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తే పదవులు అవే వస్తాయని,ప్రజల కోసం నిరంతరం పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, వి శ్రీనివాస్, సదానంద్, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, విద్యార్థి నాయకుడు జంబు పాల్గొన్నారు.

## సిపి సన్ ప్రీత్ సింగ్ ను కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, 15 మార్చి, తరంగాలు:** ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సన్ ప్రీత్ సింగ్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నటి హానీ రోజ్ పై తీవ్ర ఆరోపణలు నటి ఫరా శిబిలా



నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకుంది హాట్ బ్యూటీ హనీరోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ గతంలో తెలుగులో సినిమాలు చేసింది. కానీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత మలయాళం పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంది. మలయాళంలో హనీ రోజ్ చాలా పాపులర్ నటి. వీరసింహారెడ్డి సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మ మరో సినిమా అనౌన్స్ చేయలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది. సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఈ బ్యూటీ. హనీ రోజ్ చేసిన అన్ని ఫోటోషూట్‌లు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అంతే కాదు ఈ అమ్మడు సినిమాలతో కంటే షాపింగ్ మాల్స్ ఓపినింగ్స్ తోనే కాలం గడిపేస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా హానీ రోజ్ పై ఓ నటి తీవ్ర ఆరోపణలు చేసింది. హనీరోజ్ తప్పుడు దారిలో డబ్బులు సంపాదిస్తుందని ఆమె ఆరోపించింది. ఇంతకూ ఆమె ఎవరంటే ఫరా శిబిలా. నటి ఫరా శిబిలా హనీరోజ్ గురించి మాట్లాడుతూ.. మనపై మనకు నమ్మకం ఉండాలి.అప్పుడే ముందడుగు వేయాలి. ఎవరైనా సరే ప్రతిభను నమ్ముకోవాలి కానీ శరీరాన్ని కాదు. ఇక హనీ రోజ్ ఇప్పుడు శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదిస్తోంది అంటూ చెప్పుకొచ్చింది. హనీరోజ్ డ్రస్సింగ్ గురించి నేను మాట్లాడటం లేదు. కానీ ఆమె ఫోటో షూట్స్ లో రకరకాల ఫోజులు ఇస్తూ ఫోటోలు దిగుతుంది. రకరకాల యాంగిల్స్ లో తీసిన ఫోటోలను, వీడియోలను ఆమె స్వయంగా షేర్ చేస్తోంది. ఇంస్టాగ్రామ్ లో అందరూ కూడా తమ శరీరాలను చూపిస్తూ ఎగ్జిబిషన్ పెట్టేస్తున్నారు. హనీరోజ్ కూడా అదే చేస్తుంది అని ఆమె ఆరోపించింది. హనీరోజ్ అమాయకురాలు కాదు. ఆమెకు అన్ని తెలుసు. శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదించడం అనేది తప్పు అని నా అభిప్రాయం అని తెలిపింది. మరి దీని పై హాని రోజ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



# శ్రీలీల ఔదార్యం

మనిషే కాదు.. శ్రీలీల మనసు కూడా బంగారమే. రెండేళ్ల క్రితం దివ్యాంగులైన ఇద్దరు పిల్లల్ని అనాథాశ్రమం నుంచి దత్తత తీసుకున్నదట శ్రీలీల. వారి భవిష్యత్తుకు అండగా నిలవడమే కాక, వారి ప్రతి విషయాన్నీ దగ్గరుండి మరీ చూసుకుంటున్నదట. గురు, శోభిత ఆ పిల్లల పేర్లు. స్టార్‌డమ్ కారణంగా శ్రీలీల వ్యక్తిగత విషయాలను తెలుసుకోడానికి అభిమానులు ఆసక్తి చూపిస్తున్న నేపథ్యంలో ఈ విషయం వెలుగు చూసింది. నితిన్‌కి జోడీగా ఆమె నటించిన 'రాబిన్‌హుడ్' సినిమా ఈ నెల 28న విడుదల కానుంది. అలాగే.. హీరో కార్తీక్ ఆర్యన్‌తో ఓ బాలీవుడ్ సినిమాలో నటించనున్నది శ్రీలీల. అనురాగ్ బసు దర్శకత్వంలో భూషణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ చిత్రం.. 'ఆషికీ 3' అని బాలీవుడ్‌లో కథనాలు వెలువడుతున్నాయి. అయితే.. దీనిపై అధికారిక ప్రకటన అయితే రాలేదు.

# బ్లాక్ అండ్ వైట్ ఫొటోల్లో మైండ్ బ్లాక్ చేస్తున్న రంగస్థలం బ్యూటీ

2016లో నాగార్జున ఊపిరి సినిమాతో కెరీర్ ప్రారంభించింది పూజిత పొన్నాడ. ఆ తర్వాత నాగార్జున ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. అయితే పూజితకు బాగా గుర్తింపు తీసుకొచ్చిన సినిమా ఏదంటే రంగస్థలం అని చెప్పుకోవచ్చు. ఇందులో ఆది పినిశెట్టి ప్రియురాలు పద్మ పాత్రలో ఆమె అభినయం అందరినీ ఆకట్టుకుంది. సినిమాలో కనిపించింది కొంత సేపే అయినా తన నటనతో ఆకట్టుకుంది. రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ అమ్మడు. ఆ తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ తదితర సినిమాల్లో నటించింది పూజిత. అలాగే రవితేజ రావణాసుర సినిమాల్లో మరో కీలక పాత్ర పోషించింది. అయితే ఎందుకోకానీ ఈ ముద్దుగుమ్మ క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తోన్న హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కూడా కనిపించనుందని తెలుస్తోంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోంది అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు షేర్ చేసింది ఈ చిన్నది.






# రాబిన్‌హుడ్ చిత్రంలో డేవిడ్‌వార్నర్ ఫస్ట్‌లుక్

హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అతిథి పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాబిన్‌హుడ్ చిత్రంలోని వార్నర్ ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇవాళ విడుదల చేసింది. 'బౌండరీ నుంచి బాక్సాఫీస్‌కు వస్తున్న వార్నర్‌కు స్వాగతం' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతోంది. భీష్మ సినిమా తర్వాత నితిన్ వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీలీల కథానాయిక. ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ తగ్గరపడుతుండటంతో వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇక ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని వెంకీ కుడుముల ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com